
# సోదె నా కొంప తీసింది

## కాంచనపల్లి వెంకటరంగారావు




పాపం కాంతానిది చాలా కష్టజీవితం లెండి. ఎందు చేతంటే తన నాల్గవయేటే తల్లిపోయింది. జ్ఞానం వచ్చిన నాదట యెలాగుంటుందో అని జ్ఞప్తికి తెచ్చుకుందా మన్నా ఆరూపు కనబడేది కాదు. తండ్రి స్వసౌఖ్యం కోసం పునర్వివాహం చేసుకున్నాడు. అయితే కాంతానికి యేంలాభం! కన్నతల్లి కన్నతల్లే, సవితితల్లి సవితితల్లే. మేనమామలు అప్పుడప్పుడు తీసుకువెళుతూ, తోచినకాడికి తల్లిలేని లోటులేకుండా ముద్దుముచ్చటలు జరుపుతూ యుండేవారు. ఇలా కొన్నాళ్లు అయేసరికల్లా వివాహపు యీడు వచ్చేసింది. ఈడు వచ్చేసరిక్కి జోడునూ జత పెట్టేశారు. అంతటితో పెద్దవాళ్ల పూచీ వదలి పోయింది.

కాని కాంతానికి భర్తతోటి సౌఖ్యం లేకపోయింది. వాడో దగుల్బాజీ up-to-date Rogue. పరోపకారానికి బాగా పాటుపడతాడు. అయితే మరి కాంతం గతేమిటి? చిన్నప్పటినుంచి కాంతం కష్టాలకే గురియవడం నుంచి మంచిరోజులు తనకెప్పుడైనా వస్తాయా అని ఆలోచిస్తూ అనుర్గ్రగ్గడితోటే కాలం వెచ్చిస్తూ యుండేది. "నీకు మంచిరోజులు వస్తాయి" అని యెవరైనా చేయి చూచిగాని, జాతకచక్రంబట్టిగాని చెపుతే అది నిజమే అనుకొని మంచిరోజులు ముందుముందు రానున్నాయనే యాశతో సంతుష్టిపడి మనశ్శాంతి చేసుకునేది. ఇలా గుంటూయుండగా యొకనాడు చేయి చూచే సోదిది వచ్చి "నీకు పరాయిపురుషుడిద్వారా 17–20 సంవత్సరాల మధ్య మస్తుగా డబ్బు దొరుకుతుంది. నీ మొగుడు దేశాంతరం పోతాడు. నీవు ఆడబ్బిచ్చినవాడ్నే పెళ్లి చేసుకుంటావు. జరగబోయేది వున్నదున్నట్లు నిర్భయంగా చెప్పానని కోపగించుకోకేం, నీచేతి రేఖలు అటువంటివి. దాఖలా కనపడి తీరాలిసిందే. దాఖలా కనబడితే యీసోదికి, కత్రట్టుకో. ఇదిగిదిగో నాగడ్డం కాడెట్టు. కొత్తచీర కొనెడతావా? మరిసిపోతావా? ఇదిగో. ఈపేరు చూచినావా? జాగ్రత్త గుంచుకో. బొందుకు కట్టుకో." అని మరేవేవో ఆశ కలిగించే నాలుగుమాటలు నమ్మకంగా నచ్చచెప్పి తన మామూలు, అందాకా ప్రస్తుతం యొక పాతచీర సంపాదించుకొని వెళ్లిపోయింది.

ఆరోజునుంచీ కాంతంలో కొత్తమార్పు కొంచెం కొంచెం కలగడం ప్రారంభించింది అప్పటికి కాంతానికి 16 యేళ్లు.

మరో యేడాది వెళ్లిన దగ్గరనుంచి సోదిది చెప్పినట్లు మంచిరోజులు వచ్చి తీరాలిసిందేగదా అని నిత్యం క్యాలెండరు చూస్తూ రోజులు వెళ్లించేది భర్త క్రమేపి యింటికి రావడం మానేసి తాను ప్రేమించినదానితోటే కాలక్షేపం చేయడం సాగించాడు భర్త యింటికి రాకపోవడంబట్టి సోదిది చెప్పినట్లు దేశాంతరం పోయుంటాడని ధైర్యం తెచ్చుకొని అది చెప్పినమాట యథార్థమైనట్లే భావిస్తూ తతీమా వ్యవహారంకోసం యెదురుచూడ్డం ప్రారంభించింది. ఇంతలో కాంతానికి 16 గూడా వెళ్లాయి ఎవడో వచ్చి తనను ప్రేమిస్తూ తనకు కావలసిన ఆభరణములు, చీరలు యిస్తూ చివరకు అతనంతట అతనే తనను వివాహం చేసుకుంటాడా లేక తానే ముందు యెవరినైనా వలచి, కావలసినవి సంగ్రహించి తనను వివాహం చేసుకునేటట్లు బలపరచాలా అని ఆలోచించడం మొదలెట్టింది. సంసారి దాన్ని అనేసంగతి పూర్తిగా మరిచిపోయింది. సాయింత్రము అయేసరికి సానిదానిలాగ తయారవుతూ సోదిది చెప్పిన సంగతి యేనాడు ఫలిస్తుందా అని యెదురుచూస్తూ యుండేది.

భర్త యింటికి రావడం పూర్తిగా యెగేశాడు. ఇదంతా వొకడు కనిపెడుతున్నాడు కాంతాన్ని రోజుకు పదిమార్లైనా చూస్తూ ఆవీధినే తచ్చాడ్డం సాగించాడు వొకబట్టలు అమ్ముకునే సాయిబ్బు బహుశా యీగుండుసాయిబ్బే తనకు బాగా డబ్బిచ్చి వివాహం చేసుకుంటూ డనుకుంది. తను ముందు పలుకరించడమా లేక వాడే ముందు పలుకరిస్తాడా అని ఆలోచించింది కొన్నాళ్లు "సోది మనిషి చెప్పినమాటలే నిజమైతే యెవరో యొకరు పల్కరించక తప్పదు. కనుక నేనే పల్కరిస్తాను తప్పేంవుంది యిందులో" అని మనస్సమా [illegible] చేసుకొని (పైకి) "ఇలా పట్టుకురా బట్టలు" అంది.

సాహెబ్బు బట్టలమూట దింపి చూపెట్టాడు ఖరీదు అడగడం తరువాయిగా ప్రతిదానిఖరీదు ముందు జాస్తీ చెప్పడం తర్వాత కాంతం అడిగినధరకు యొప్పేసుకొని యిచ్చేయడం మొదలెట్టాడు ఇటువంటి Concession తనకుతప్ప మరొకళ్లకు యివ్వడనే మోస్తరు నటించి కాంతాన్ని కొంత మైమరపించాడు. కాంతంగూడా యీదాడీవాలా ప్రేమిస్తున్నాడనే తలచింది ఒక్కొక్కప్పుడు కాంతం "ఇప్పుడు డబ్బులేదు సాయింత్రం రా మార్చి యిస్తాను నోటుంది" అంటూ యుండేది. నిజానికి యేనోటూ లేదు కాని సాహెబ్బుకు యీ సాయింత్రపు అర్థము బాగా తెలుసు. ఈమోస్తరు కొన్నాళ్లు అయేసరికి సాయిబ్బు అమ్మేబట్టలలో ఖరీదైన చీరలు, జాకెట్టుగుడ్డలు షుమారు నూరురూపాయిలవి కాంతం యింట్లోకివచ్చాయి. అనూరురూపాయిలు కాంతం వద్దనుండి వసూలు అవడం యెలా, తాను తన అధికారికి యీనూరు యివ్వడం యెలా? కనుక ప్రేమ సంపాదనార్థము సాయిబ్బు కష్టానికిగాను సాహెబ్ అధికారి వీడిమీద దావా తెచ్చాడు సాహెబ్ యివ్వలేక పోయాడు అయితే ఆరునెలలు కఠినశిక్ష అనుభవించు అని జైలుకు పంపారు.

మరికొన్నాళ్లకు యొక నగలవర్తకునితోగూడా యిలాగే స్నేహంచేసి ఆతనివద్ద షుమారు 300 రూపాయిలు విలువగల ఆభరణాలు సంపాయించింది. ఇదిమట్టుకు వసూలు అవడం యెలా యీపద్ధతిలో కాంతం సంపాదించినప్పుడు? అందుచేత యితని అధికారి నగలమ్మేవానికి జైలు చూపెట్టాడు. కాని కాంతానికి మట్టుకు యిప్పటికి తగినన్ని నగలు, చీరలు యీయిద్దరి సరకుల మూలంగా దొరికాయి. ఇదంతా సోదియొక్క మహాత్యమేయనియు, అది యిచ్చిన వేరుయొక్క అమోఘప్రభావమని అనుకుంది.

ఇది యిలాగుంటూయుండగా పొరుగూరులోనేయుండి కాంతంయొక్క తుచ్ఛసంపాదన అంతా భర్త గ్రహించ

చాడు పాపం భర్త దేశాంతరం పోయాడనుకుంది కాంతం సోదిది చెప్పినట్లు మారువేషంతో వూళ్లోకి వచ్చి పరాయివానిలాగ కాంతం ప్రేమ సంపాదించాడు వీడు మూడోవాడని, వీనిమూలమునగూడా డబ్బు సంపాదించవచ్చని కాంతం కులికింది "నీకు బాగా నగలు, చీరలు యిస్తాను—నిన్నుతప్ప మరొకర్తెను పెళ్లిచేసుకోను నీవంటే నాకదోమోస్తరు యిదిగా వుంది ఎంతమందినో చూచానుగాని నీవు నన్ను ప్రేమిస్తున్నట్లు మరెవరూలేదు సుమా నాకూ అంతే నిన్ను విడవడానికి మనస్సు పుట్టడంలేదు మనయిద్దర్ని భగవంతుడు జతపరుస్తే యెంత అనుకూల దాంపత్యంగా యుంటుంది" అంటూ కోతలు కోయడం ప్రారంభించాడు సోదిది చెప్పినట్లు బాగా డబ్బు యిచ్చి, నగలు చీరలు అన్నియిచ్చి తననే వివాహం ఆడతాడని మరీ మురిసింది కాంతంయొక్క తాళాలు యీమారువేషగాని చేతికి వచ్చాయి వివాహానికి ముహూర్తం నిశ్చయం అయింది కాంతంయొక్క నగలు—చీరలు మొదలగునవి యేవి తీసినా సంశయించేది కాదు భర్తవుతాడనే తలంపుతో అనుకున్నట్లే అయింది పుస్తె ముడిపడే అంతవరకు మారువేషంతోయేయున్నాడు ముడిపడగానే వేషం తీసేసి నిజస్వరూప ప్రదర్శనం చేశాడు కాంతం కర్రగట్టిపోయింది మారువేషపు భర్త తనపూర్వపుభర్తే వాడే వీడురా అనుకుంది పాపం కాంతం సంపాదించుకున్న చీరలు, నగలు, తానే పెళ్లిలో పెట్టినట్టుగా పురోహితుల ముందుపెట్టి కన్యపేర చదివించాడు కాంతానికి కడుపులో మండిపోయింది అరికాలుమంట తలకెక్కింది పాతబాధవే తిరిగి భర్త అయాడని లోలోన ఏడ్చింది అక్కడే యేడుస్తే నలుగురికి తన పవిత్రవంతమైన చరిత్ర అందరికీ తెలిసిపోతుందని దీనికంతటికి కారణం ఆ సోదిముండే అని భర్తను చూచినపుడల్లా పరితపించేది దేనికైనా కాలచక్రం దానంతట అది తిరిగి నుదుటివ్రాతను సవరించాలి గాని, యెవరో చెప్పారని ఆమోస్తరు మనం తిప్పుకుంటే అధోగతి యింతే.

---


సరిక్రొత్త రూపం! పెంపెక్కు నడక!

వూరూర పరవాలి!! ఇంటింట వెలగాలి!!

# "విజయీభవ!"

మా వినోదినీపత్త్రికా పుత్త్రికకు రెండవయేడు విజయంచేసింది. ఏడాదిలోపుగనే మా వినోదిని యాంధ్రుల కల్లారు ముద్దుబిడ్డయై యలరారి పెంపొందింది ఆంధ్రదేశం యావత్తు పరవిపోయింది. ప్రతినెల మాపత్రిక జాస్తిపుటల్తో, క్రొత్తపోకడల్తో, వింతవింత రంగుల చిత్రాల్తోను, హాస్యపు చిత్రాల్తోను నవ్వుల వ్యాసాల్తోను నిండియుండి ఆంధ్రలోకంలో అంతటా నవ్వుల ముగ్గులు, నవ్వుల తోరణాలు కట్టుతుంది. కాబట్టి నేడే ఉదారహృదయులగు ఆంధ్రులందఱు మా పత్త్రికకు వేనవేలుగ చందాదారులై ప్రోత్సహింప ప్రార్థితులు.

☞ ఆంధ్రదేశ మంతటా యింకా యేజెంట్లు కావాలి.